

# సిరిసిల్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వైశాలీ

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వేముల వైశాలీని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, పట్టణ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు పండగ మాధవి, మచ్చ లక్ష్మి, చందుపట్ల స్రవంతి, భీమని శ్రీలత, అడ్డగట్ల లక్ష్మి, వేముల రజిత, గజ్జల అనిత, వేముల శ్రీలత, గుండెల్ని సంధ్య, మాదాసు రమ్య, కుండబత్తిని, బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠకు బోరంచు హాజరు



**ప్రజానావ, ఆదిలాబాద్:** రామాయి గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టపన ఎంతో వైభవంగా సాగింది. మూడు రోజులుగా కొనసాగుతున్న పూజది కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు తీర్ధ ప్రసాదలని అందజేశారు. అనంతరం ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్ నగర్ లోని పెద్ద పొచమ్మ ఆలయంలో నిర్వహించిన కలిశ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గోవర్ధన రెడ్డి,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూలే దంపతులకు భారతరత్నతో గౌరవించాలి

## మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే

**ప్రజానావ, ఆదిలాబాద్ :** సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్నతో గౌరవించాలని అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో జ్ఞాన జ్యోతి సావిత్రీబాయి పూలే వర్ధంతిని సంఘ సభ్యులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాలి మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న సేన్డే , రాష్ట్ర కోశాధికారి సతీష్ గురుణులే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్ రావు డోలే, మాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్ కార్యవర్గ సభ్యులు అనిల్ కొట్రంగే, శీను ఆచారి, హరీష్ గురునులే, భాస్కర్ ప్రధాన్, నందిని గురునులే తదితరులు పాల్గొన్నారు.





# మహిళా జర్నలిస్టులకు అధిక ప్రాధాన్యం

## సమాచార శాఖ కమిషనర్ హరీశ్



**ప్రజానావ, ఖైరతాబాద్:** ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నదని సమాచార శాఖ కమిషనర్ హరీశ్ అన్నారు. మీడియా అకాడమి భవన్‌లో ఆదివారం మహిళా జర్నలిస్టులకు "ఆన్-లైన్ జర్నలిజం-మహిళా జర్నలిస్టుల పాత్ర" అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరీశ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీలో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిజంలో మహిళా ప్రాతినిధ్య మరింత పెరగాలని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఐఎస్‌బీ డేటా సైన్స్ ప్రొ. మది విశ్వనాథం, ఏఐ నిపుణుడు రాకేశ్, ఐఎస్‌బీ డేటా సైన్స్ కాలేజీ డైరెక్టర్ శృతి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మాధవి రవికుమార్, పలు అంశాలపై వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు.

# గిరిజనుల ఇండ్లు కూల్చిన అధికారులను అరెస్ట్ చేయాలి



## హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు భుజంగారావు

**ప్రజానావ, జన్నారం:** జన్నారం మండలంలోని దేవునిగూడా గ్రామపంచాయతీ పరిధి కొత్త గడ్డం గూడా గ్రామంలో ఉన్న గిరిజనుల ఇండ్లను కూల్చివేసిన, అటవీ శాఖ అధికారుల అరెస్టు చేసి శిక్షించాలని హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అత్రం భుజంగారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆ గిరిజన గ్రామానికి వెళ్లి, పరిస్థితులను పరిశీలించారు. సుమారు 150 మందిపై అటవీశాఖ అధికారులు దాడి చేయడం చట్ట ఉల్లంఘన అవుతుందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి అక్కడే తమ ఇండ్లను వేసుకొని నివాసం ఉంటున్న వారిని అన్యాయంగా రాత్రి సమయంలో జెసిబి, ట్రాక్టర్లతో కూలగొట్టడం సరికాదన్నారు. 30 సంవత్సరాలలో లేని అటవీ ఆంక్షలు ఇప్పుడేలా వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి గుడిసెలను పూర్తిగా జెసిబి ట్రాక్టర్లతో తొలగించడంతో పాటు,వారిని అటవీశాఖ అధికారులు నానా బూతులు తిట్టడంతో అది జీర్నించుకోలేక అదే గూడానికి చెందిన రాథోడ్ బలిరాం పురుగుల మందు తాగాడన్నారు. అతడు ఒక్కడే కాదు మీరంతా పురుగుల మందు తాగి చావండి అనడం అటవీశాఖ అధికారుల దౌర్జన్యానికి పరాకాష్ట అన్నారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు,ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఆ గిరిజనులు పోలీస్ స్టేషన్లో అటవీ సిబ్బందిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. నిజనిర్ధారణ బృందం లో పాల్గొన్నవారు .ఆత్రం భుజంగరావు, రఘోతం రెడ్డి,హెచ్ఆర్ఎఫ్,జిల్లా ప్రదాన కార్యదర్శి ఆ.అమృత్రావుదుర్గం .కార్యకర్తలు మెడ మురళీ,బత్తుల ప్రకాష్,బాగ్యరావు, పెందోర్ రవి తదితరులు పాల్గొన్నారు.





# రాజన్న సేవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. వీరి వెంట ప్రొటోకాల్ ఏఈఓ జీ. అశోక్, ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాస్ ఉన్నారు.

